అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

సంపుటి : 17 సంచిక : 334 | 13-01-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## భారత్ మాకు నిజమైన భాగస్వామి



భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు.

## ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి.



## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

**ఎరువుల ఇవ్వలేని వాడు...ఏం ఉద్ధరిస్తాడు**
**గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం**
**ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు**

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు.

వార్త 4లో

## పోలవరం-నల్లమల సాగర్ లింక్

# ప్రాజెక్టుపై సుప్రీం విచారణ



- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మా సనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు.



వివరాలు 2లో..

**నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్**

**సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ**
**సుప్రీం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన**



## యూరియా వాడకం తగ్గించండి

పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు,.

## అశాస్త్రీయంగా జిల్లాల విభజన



వార్త 2లో

**వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం**
**రిటైడర్డ్ జడ్జినేతృత్వంలో కమిటీ ఏర్పాటు**
**టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్**

తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.



4 లో..

## దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

**ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం**
**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత**
**'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్**

దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు.

# భారత్ మాకు నిజమైన భాగస్వామి

### నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే

### అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్–అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమని, అందువల్ల ఒప్పందంపై ముగింపునకు తీసుకురావడం అంత తేలికైన పనికాదని, అయినప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదిరేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు. సిలికాన్ ఆధారిత సాంకేతికతలను రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉద్దేశించిన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి పూర్తి సభ్యత్వ దేశంగా భారత్‌ను ఆహ్వానిస్తున్నామని గోర్ వెల్లడించారు. కూటమిలో అమెరికా, జపాన్, సౌత్ కొరియా, యూకే, ఇజ్రాయెల్ దేశాలు కలిసి పనిచేయనున్నట్టు చెప్పారు.

# ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

### బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ పక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ పక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.

# యూరియా వాడకం తగ్గించండి

### ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది

### రైతులకు మంత్రి తుమ్మల సూచన

### డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి

**ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి**

పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# పాలమూరు పర్యటనలో కెటిఆర్‌కు ఘన స్వాగతం

### గులాబీ మయం అయిన పాలమూరు జిల్లా

**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనతో మహబూబ్ నగర్ గులాబీ వనంలా మారింది. బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికాయి. కేసీఆర్ జిందాబాద్, కేటీఆర్ జిందాబాద్ నినాదాలతో పాలమూరు మారుమోగింది. షాద్‌నగర్‌లో పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం స్వీకరించిన కేటీఆర్.. పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు. అనంతరం మహబూబ్ నగర్ గ్రౌండ్‌లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానించారు. కాంగ్రెస్ అణివేతను ఎదుర్కొని పోరాడి ఎన్నికల్లో గెలిచినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు, ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా కేటీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ మండలం పెద్దాయిపల్లి చౌరస్తాలో కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జడ్చర్ల గులాబీ దండు చూపించిన ప్రేమకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ కేటీఆర్ , మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ముందుకు సాగారు. హైద్రాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పొడవునా జడ్చర్ల నియోజకవర్గ కార్యకర్తల ఉత్సాహాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకొని సత్తా చాటినందుకు కేటీఆర్ ప్రశంసించారు. ప్రత్యేకంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నాయకత్వంలో మరింత బలంగా పోరాడాలని పార్టీశ్రేణులకు సూచించారు.

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

### విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి

### తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన

### కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**





పోలవరం – నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది. అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

## నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్

### సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ

### సుప్రీం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన

నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన

### వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం

### రిటైదర్డ్ జడ్జినేతృత్వంలో కమిటీ ఏర్పాటు

### టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉప్పు సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.



# త్రివేణి విద్యార్థిని అభినందించిన డీఈవో

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఈనెల 7 8 9 తారీకుల్లో కామారెడ్డి పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో మన ఖమ్మం పట్టణానికి చెందిన త్రివేణి స్కూల్ విద్యార్థి హరి చరణ్ చేసినటువంటి ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సంపాదించింది, దీనికి సంబంధించి ఆ విద్యార్థిని ఆ విద్యార్థి గైడ్ టీజర్ అయినటువంటి సుధాకర్ ని అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ ని మన ఖమ్మం జిల్లా డిఈఓ మేడం గారు అభినందించారు, ఇట్టి కార్యక్రమంలో ఏఎమ్ఓ ప్రభాకర్ రెడ్డి డిఎస్ఓ శ్రీనివాస్ మరియు ఎన్సిసి ఎంసిఎస్సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో మొర్సుగూడెం. ఆవాసంలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా చిన్నగాపర్తిలో 10 వార్డ్ (మొర్సుగూడెం) సిసి రోడ్లు శంకుస్థాపన చేసామని, గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నర్సింహ్మా, దేశపాక మధు, మాజీ ఎంపీటీసీ ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, ఉపరబోయిన సత్యనారాయణ రుద్రారపు శంకరయ్య,బీరం రత్నారెడ్డి మిర్యాల జగన్నాథం బెల్లంకొండ నరసింహ,పిశాటి సత్తిరెడ్డి, చప్పిడి చంద్రారెడ్డి నల్ల రాఘవరెడ్డి, యాదయ్య, లింగస్వామి అన్నెపు కార్తీక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని ఆలోచనలు ఆదర్శప్రాయం :: ఎమ్మెల్యే వేముల వీరేశం



**అక్షర కలం: అక్షర కలం**

స్వామి వివేకానంద ఆదర్శప్రాయమని నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు సోమవారం రోజున నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని కనకదుర్గ సెంటర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు టీ యు డబ్ల్యూ జె హెచ్-143, టి ఈ ఎం జె యు చిట్యాల మండల కమిటీ, ఈ ఎం జె యు నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు కొల్లోజు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశ యువతకు అందించిన సందేశాలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. భారతదేశ ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, క్రమశిక్షణను నాటిన గొప్ప నాయకుడని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని స్వామి వివేకానంద ఇచ్చిన పిలుపు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్య, సేవ, త్యాగం ద్వారా సమాజాన్ని మార్చాలనే ఆయన ఆలోచనలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టీ యు డబ్ల్యూ జె హెచ్-143, టి ఈ ఎం జె యు సభ్యులు మూడ వేణు, చిర్రబోయిన మల్లేష్, వాసా రాంమోహన్, రేగొండి వేణుమాధవ్, బోడిగె విజయ్ కుమార్, మూడ వేంకటాద్రి, గుండ్లపల్లి వెంకన్న, జెల్లా సతీష్, దేశగోని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతరానికి వివేకానందుని జీవితం స్ఫూర్తిదాయకం

**-సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్**

**అక్షర కలం న్యూస్:చౌటుప్పల్**



నేటి యువతరానికి స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకామని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో గల వివేకానందుని విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే శక్తి యువతకే ఉందని అన్నారు. సమాజ హితం పట్ల యువకుల్లో స్ఫూర్తి నింపేలా ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టి యువతకు దిక్సూచిగాఉన్నట్లు తెలిపారు.దేశ భవిష్యత్తు పునర్నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు,యాదయ్య, కృష్ణ, ధన్ రాజ్, శ్రీశైలం, మల్లేష్, వెంకటేష్, శంకర్ వినోద్, మాధవి అశోక్, మణి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా బూత్ నిర్వన్ అభియాన్ కార్యశాల

**కుత్బుల్లాపూర్/ అక్షరకలం**



భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సోమవారం కొంపల్లిలోని ఏ.యం.ఆర్ గార్డెన్ ప్రాంగణంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బూత్ నిర్వన్ అభియాన్ కార్యశాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ ఎస్. మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర శర్మ పాల్గొన్నారు. ఈ కార్యాశాలలో పాల్గొన్న మండల, డివిజన్ నాయకులను ఉద్దేశించి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బూత్ పటిష్టంగా ఉంటేనే రాబోయే ఏ ఎన్నికలైనా పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని, బూత్ నిర్వహణ కోసం జాతీయ పార్టీ సూచించిన విధివిధానాలు, సూచనలు తప్పకుండా పాటించి రాబోయే ఎన్నికలకు సంసిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బూత్ నిర్వన్ అభియాన్ కన్వీనర్ నరహరితేజ, కోకన్వీనర్ బక్క శంకర్ రెడ్డి, రేవతి, జిల్లా పరిధిలోని మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే సంకల్పం

**ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్**

**అక్షర కలం న్యూస్:( చౌటుప్పల్)**

విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే తమ సంకల్పమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని జై కేసారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఉపసర్పంచ్ బోదాసు వెంకటేష్ స్వాతి ఇ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు.కాగా స్పందించిన ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సోమవారం పాఠశాల ఆవరణలో వంటగది నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో, అది తయారయ్యే వాతావరణం కూడా అంతే ఆరోగ్యకరంగా ఉండాలన్నారు.



సామాజిక బాధ్యతగా మా ఫౌండేషన్ తరపున ఈ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో వంటగది లేని విషయాన్ని తెలియజేయగానే, రూపాయి ఖర్చు లేకుండా తామే నిర్మిస్తామని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ముందుకు రావడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్,గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్,పాలమాకుల రాకేష్, భీమిడి సందీప్, బోదాసు నరేష్, బండమీది యాదగిరి, బోదాసు నరసింహ, వనం విజయ్ కుమార్, మాధగోని యాదయ్య, దొడ్డి గణేష్, తుపాకుల సాయి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హాకీ హబ్‌గా మారే దిశగా మరో ముందడుగు

**మరో మెగా అంతర్జాతీయ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న హైదరాబాద్:**

**హైదరాబాద్: జనవరి 12, ( అక్షర కలం న్యూస్):**

మార్చి 8 నుంచి 14 వరకు ఫిహెచ్ఐ మహిళల హాకీ వరల్డ్‌కప్--2026 క్వాలిఫైయర్స్ గచ్చిబౌలి హాకీ కాంప్లెక్స్ వేదికగా పోటీలుమహిళల హాకీ వరల్డ్‌కప్--2026 క్వాలిఫైయర్స్ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు ఈరోజు సీఎం నివాసంలో ఆవిష్కరించారు. ఈ పోటీలు మార్చి 8 నుంచి 14 వరకు హైదరాబాద్‌లోని



గచ్చిబౌలి హాకీ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్నారు.ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్ర క్రీడా చరిత్రలో కీలక ఘట్టంగా నిలవనుంది. అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లకు చిరునామాగా హైదరాబాద్ మరోసారి నిలవబోతోంది.ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా ఎంపికైన ఎనిమిది దేశాల జట్లు ఈ క్వాలిఫైయర్స్‌లో పోటీపడనున్నాయి. ఆతిథ్య భారత్‌తో పాటు ఇంగ్లండ్, స్కాట్లాండ్, దక్షిణ కొరియా, ఇటలీ, ఉరుగ్వే, వేల్స్,



ఆస్ట్రియా జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి జట్టులో 20 మంది ఆటగాళ్లు, 10 మంది సహాయక సిబ్బంది ఉండగా, మొత్తం మీద 300 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు హైదరాబాద్‌కు రానున్నారు.ఈ క్వాలిఫైయర్స్ టోర్నమెంట్ మహిళల హాకీ వరల్డ్‌కప్--2026కు చివరి అర్హత దశ కావడం విశేషం. ఇప్పటికే ఆతిథ్య దేశాలు బెల్జియం, నెదర్లాండ్స్, అలాగే ఫిహెచ్ఐ ప్రో లీగ్, ఖండస్థాయి చాంపియన్‌షిప్‌ల ద్వారా 9 జట్లు వరల్డ్‌కప్‌కు అర్హత సాధించాయి. మిగిలిన 7 స్థానాలను హైదరాబాద్ మరియు చిలీలోని సాంటియాగోలో నిర్వహించే క్వాలిఫైయర్ టోర్నమెంట్‌ల ద్వారా భర్తీ చేయనున్నారు.హైదరాబాద్ క్వాలిఫైయర్స్‌లో టాప్ మూడు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా వరల్డ్‌కప్‌కు అర్హత పొందుతాయి. అదనంగా, రెండు క్వాలిఫైయర్ టోర్నమెంట్‌లలో నాలుగో స్థానంలో నిలిచిన జట్లలో అత్యధిక ప్రపంచ ర్యాంకింగ్ ఉన్న జట్టుకు మరో అవకాశం లభించనుంది. దీంతో ప్రతి మ్యాచ్ అత్యంత కీలకంగా మారనుంది.ప్రాధాన్యతను సంతరించుకుంది. నేరుగా వరల్డ్‌కప్‌కు అర్హత సాధించలేకపోయిన భారత్‌కు ఇది చివరి అవకాశం కావడంతో, హోం గ్రౌండ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకుని వరల్డ్‌కప్ టికెట్ ఖరారు చేసుకోవాలనే పట్టుదలతో జట్టు బరిలోకి దిగనుంది. అభిమానుల మద్దతు కూడా భారత జట్టుకు కీలకంగా మారనుంది.పోటీ విధానం ప్రకారం ఎనిమిది జట్లను రెండు పూల్స్‌గా విభజిస్తారు. ప్రతి పూల్‌లో నాలుగు జట్లు రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడతాయి. పూల్ దశ అనంతరం టాప్ రెండు జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకుంటాయి. నాకౌట్ మ్యాచ్‌ల ద్వారా తుది ర్యాంకులు మరియు వరల్డ్‌కప్ అర్హత ఖరారు కానుంది.ఈ ఈవెంట్ నిర్వహణతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించనుంది. క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, పర్యాటక రంగానికి ఊతం, యువతలో హాకీపై ఆసక్తి పెరగడం వంటి ప్రయోజనాలు తెలంగాణ రాష్ట్రానికి దక్కనున్నాయి. మహిళల క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషించనుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.మార్చి నెలలో ప్రపంచ హాకీ దృష్టి మొత్తం హైదరాబాద్‌పైనే నిలవనుండగా, ఈ ప్రతిష్టాత్మక క్వాలిఫైయర్స్ తెలంగాణను అంతర్జాతీయ క్రీడా పటంలో మరో మెట్టు పైకి తీసుకెళ్లనున్నాయి.ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి,స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డా. సోనీ బాలాదేవి,డాటో తయ్యబ్ ఇక్రామ్ -- అంతర్జాతీయ హాకీ సమాఖ్య అధ్యక్షుడు,డా. దిలీప్ తిర్కీ -- హాకీ ఇండియా అధ్యక్షుడు,శ్రీ భోలా నాథ్ సింగ్ -- హాకీ ఇండియా ప్రధాన కార్యదర్శి,శ్రీ శేఖర్ జె. మనోహరన్ -- హాకీ ఇండియా కోశాధికారి,కమాండర్ ఆర్.కే. శ్రీవాస్తవ (వీఎస్ఎం, పదవీ విరమణ) -- హాకీ ఇండియా డైరెక్టర్ జనరల్,తెలంగాణ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్,కార్యదర్శి బీమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించండి

**జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**అక్షర కలం న్యూస్: (చౌటుప్పల్)**

ప్రజల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం, పోరాడే కమ్యూనిస్టులను గెలిపించండి. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించండి అని. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ విస్తృతస్థాయి సమావేశం (పిక్నిక్)లి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎండి పాషా, అవ్వా ర రామేశ్వరి, అధ్యక్షతన జరుగగా, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ నివేదిక ప్రవేశం పెట్టగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ ట్రంపు ప్రపంచంలోని అన్ని దేశాలపై గుత్తాధిపత్యం కోసం బెదిరింపు చర్యలు చేస్తున్నారని, ఒక దేశ అధ్యక్షుడిని అరెస్టు చేయడం అనేక దేశాలను యుద్ధం వైపు ప్రోత్సహించడం, అతని పతనానికి దారితీస్తుందని అన్నారు. ట్రంపు ప్రపంచ వ్యతిరేక విధానాలు చేస్తుంటే మోడీ ప్రభుత్వం అతన్ని సంతోషపెట్టడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. ఒక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి అరెస్టు చేసిన విషయమై ప్రపంచ దేశాలన్నీ ఖండించాయని కానీ ట్రంప్ కు కోపం వస్తుందని భయంతో మోడీ మాత్రం మౌనం గా ఉన్నారని, అదేవిధంగా దేశంలోని ప్రభుత్వ సంస్థలు అన్నిటిని ప్రైవేటుపరం చేయడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా అడవుల్లో కొండల్లో ఉన్న ఖనిజ సంపదను ఆదాని, అంబానీ,లకు దోచిపెట్టడానికి మోడీ కృత నిశ్చయంతో ఉన్నాడని, అందులో భాగంగానే అడవులకు,



గిరిజనులకు, రక్షణగా ఉన్న నక్సలైట్లను దారుణంగా హత్య చేస్తున్నారని, అడవుల నుంచి కొండల నుంచి గిరిజనులను తరిమి వేస్తున్నారని జాన్ వెస్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగాచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే ఈ పథకానికి పేరు మార్చడంతో పాటు నిధులు కూడా తగ్గించి 40% రాష్ట్ర ప్రభుత్వాలు, 60 శాతం కేంద్ర ప్రభుత్వం భరించే విధంగా చట్టాలు చేయడం పేదల కడుపులు కొట్టడమే నన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాద భావాజాలాలను పెంచుతూ మరొకవైపు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను లేబర్ కోడ్లను తీసుకొస్తూ పరిపాలన సాగిస్తుందని, రానున్న కాలంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములు మాట్లాడుతూ గ్రామాల్లో బిజెపి ప్రభుత్వం భావజాల వ్యాప్తి రోజురోజుకు పెరుగుతుందని ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతూ ఉంటే మన దేశంలో మాత్రం మూఢ ఆచారాలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో, సామాజిక అసమానతలు మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సోషలిస్టు దేశాల్లో ,ఎర్రజెండా పాలనలో ఆకలి, దారిద్రం ,దోపిడీ , అణచివేత, లేకుండా ప్రజలందరికీ విద్యా, ఉద్యోగం, ఉపాధి, అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో మాత్రం కులాల, మతాల ,పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా గెలిచిన సర్పంచులు గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్న గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ,తగిన నిధులు కేటాయించాలని అన్నారు. కమ్యూనిస్టులు గెలిచిన చోట నిస్వార్థంగా, గ్రామాల, మున్సిపాలిటీల, అభివృద్ధికై పాటుబడిన చరిత్ర ఉందని అన్నారు. కావున భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే ,ప్రజా సమస్యల పరిష్కారానికై ,ప్రజల మధ్యన ఉండే కమ్యూనిస్టులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , శ్రీనివాసచారి, యాదిరెడ్డి, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, దండా అరుణ్ కుమార్, గోపగోని లక్ష్మణ్, తూర్పునూరు మల్లేశం, గోసిక స్వామి, గుర్రం నరసింహ, కందగట్ల ఆనంద్, ఉష్కావుల రమేష్, బొడ్డు అంజిరెడ్డి, కామిశెట్టి ప్రభాకర్, జయమ్మ, ధర్మ రెడ్డి ,దశరథ,, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నర్సాపురం గ్రామంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వలిగొండ అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా ధనలక్ష్మి క్యాలెండర్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కావటి లింగస్వామి యాదవ్, ఏనుగుల ఉప్పలయ్య, కల్లూరి రమేష్, వలమాల శ్రీను, ఎండి. జాకీర్, ఓర్సు ముత్యాలు, ఏనుగుల రమేష్, కావటి నరేష్, మధు, మహేష్,దేవనర్స్,సైదులు, శేఖర్,వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వెంచర్ భూమిని అమ్ముకున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

**అక్షరకలం నల్గొండ**



వెంచర్ చేసినందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గ్రామపంచాయతీకి ఇచ్చిన భూమిని అక్రమంగా అమ్ముకున్న మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామపంచాయతీ మాజీ పంచాయతీ కార్యదర్శి పై శాఖ పరమైన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ అవంతిపురం గ్రామస్తులు సోమవారం నల్లగొండలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. 2014 -15 సంవత్సరంలో బాదలాపురం, అవంతిపురం ఉమ్మడి గ్రామపంచాయతీలో ఉన్న సమయంలో ఉన్న సమయంలో కోదాడ జడ్చర్ల రహదారి పక్కన బాధలాపురం గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 696,697,713,714,715,716,717,718,719 లలో మొత్తం 28 ఎకరాల వ్యవసాయ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ ను ఏర్పాటు చేశారని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

**గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఒఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు.**

కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఒఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కదా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళల్లో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు



దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది. తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷–తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఒఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10–15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఒఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి–5ను ఒఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఒఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు







## ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువులే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింద్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్‌ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్‌ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే,



## ఎరువుల ఇవ్వలేని వాడు.. .ఏం ఉద్ధరిస్తాడు

## గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ్లగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

## ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం


## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత

## 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి




దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం,



'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక




# అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 12:**


తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతకు సందేశాన్నిచే వాల్ పోస్టర్ లను జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ రాజలింగు మోతె తో కలిసి రామకృష్ణాపూర్ పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎల్ భూమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ, యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, చట్టాల పట్ల అవగాహన కలిగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే దేశ భవిష్యత్ మరింత బలంగా మారుతుందన్నారు. విద్య, విజ్ఞానం, సేవ, నాయకత్వం మొదలైన అంశాలపై దృష్టి సారించాలన్నారు. యువత మారితే- సమాజం మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గొడిసెల రాజారాం, టీబీఎస్ఎస్ నాయకులు తుంగ వెంకటేష్, వైద్య శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 12:**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు





కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జనవరి 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, జనవరి 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట జనవరి 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన రాయిపల్లి సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

విలేజ్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్ (క్రీడలు)మానసిక శరీరానికి ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, రాయిపల్లి (డి) గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏసురత్నం, ఉప సర్పంచ్ స్వామి దాస్, వేణుగోపాల్ రెడ్డి, మధుసుదన్, క్రికెట్ క్రీడాకారులతో కలిసి ప్రారంబించారు. గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో క్రీడల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, క్రీడల కోసం ప్రత్యేక స్థలం కేటాయించడంతో పాటు అవసరమైన క్రీడా సామాగ్రిని సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజేషన్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. తాజాగా ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో విన్నర్ కప్పు (బహుమతి) రూ. 30వేలు, రన్నర్ కప్పు రూ. 20వేలు (బహుమతి) విజయం సాధించిన క్రీడాకారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిరంజన్, మోహన్, గ్రామస్థులు సామెల్, గొల్ల రాజు, నాగరాజు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు..బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 12:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో సత్వర చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దండేపల్లి మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన అగిడి పవన్ నిర్మించుకున్న ఇంటికి ఇంటి నెంబర్




కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీ కొత్తగూడెం లోని మొదటి వాడకు చెందిన కాలనీవాసులు తమ త్రాగునీటి అవసరాల కొరకు నూతన బోర్ వెల్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన పి రవీందర్ తనకు గల భూమి రికార్డులలో




తక్కువగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వడుగుల శాంత తమ గ్రామంలో బంజరు దొడ్డి ఏర్పాటు కొరకు భూమిని కేటాయించాలని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులు 2018-19, 2019- 2020 సంవత్సరాలలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా నర్సరీలలో పెంచిన మొక్కలకు సంబంధించి డబ్బులు ఇప్పించాలని కోరారు. భీమారం మండల కేంద్రానికి చెందిన బర్ల చంద్రయ్య తాను గొర్రెల కాపరిని అని, వీధి కుక్కల దాడిలో 6 గొర్రెలు చనిపోగా, 2 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం చింతపూడి గ్రామ రైతులు తమ గ్రామంలో గల చిర్రకుంట చెరువును కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, వ్యవసాయ బోర్లు వేయడంతో చెరువు కింద ఆయకట్టుకు సాగునీరు అందే పరిస్థితి లేదని, ఈ విషయంపై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా విద్యాధికారి యాదయ్య, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, మనిషి విజ్ఞానంతో పాటు విలువలతో ఎదగాలని బోధించిన మహనీయుడు అని, యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావాన్ని నాటారని అన్నారు. లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి అని చెప్పిన వివేకానంద సందేశం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. యువత తమ శక్తిని సమాజ హితానికి వినియోగించి, ఉత్తమమైన మనసు, దృఢ సంకల్పం, సేవా దృక్పథంతో యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వం

## రూ.50 కోట్లతో సాధికారతా 7 వేల మందికి ఉపకరణాల పంపిణీ

## బాల భరోసా--ప్రణామంతో మానవీయ సంక్షేమానికి కొత్త నిర్వచనం

## వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా 37 'ప్రణామం' డే కేర్ సెంటర్లను ఏర్పాటు:

## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ : జనవరి 12, ( అక్షర కలం న్యూస్):**

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో సంక్షేమ పాలనకు నేడు మరో సార్థక అధ్యాయం



ఆవిష్కృతమైందనీ దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారుల సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా తీసుకుని, మాటలకే పరిమితం కాకుండా కార్యరూపంలో అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వ సంకల్పానికి నేటి దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందనీ ఎస్సీ ,ఎస్టీ , దివ్యాంగులు ట్రాన్స్ జెండర్ల శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.సోమవారం ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి శ్రీ





రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సారధ్యంలో దివ్యాంగులకు వివిధ పరికరాలు, ఉపకరణాలు ల్యాప్ టాప్ లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూౌదివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా ఒకే ఆర్థిక సంవత్సరంలో రూ.50 కోట్ల భారీ నిధులను కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 7 వేల మంది అర్హులైన దివ్యాంగులకు రూ.43.22 కోట్ల విలువైన ఉపకరణాలను పంపిణీ చేశామన్నారు. ప్రతి దివ్యాంగుడి వ్యక్తిగత అవసరాలను గుర్తించి, గౌరవం, ఆత్మవిశ్వాసం పెంచేలా పరికరాల ఎంపిక జరిపినట్లు తెలిపారు. ట్రైసైకిళ్లు, వీల్‌చెయిర్లు, మోటరైజ్డ్ వాహనాల ద్వారా స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్ల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ సాధికారత అందిస్తూ విద్య, ఉపాధిలో సమాన అవకాశాలకు బాటలు వేస్తోందన్నారు. వినికిడి యంత్రాల పంపిణీతో సామాజిక జీవనంలో వారికి సమాన స్థానం కల్పిస్తున్నామన్నారు.వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా 37 'ప్రణామం' డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కేంద్రాల్లో వృద్ధులకు భోజనం, వినోదం, మానసిక ఉల్లాస కార్యక్రమాలతో పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు భద్రతతో కూడిన సంరక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఒంటరితనం కాకుండా ఆత్మీయతతో కూడిన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు.చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 'బాల భరోసా' పథకం కీలక మైలురాయిగా నిలుస్తోందన్నారు. ఐదేళ్లలోపు పిల్లల వైకల్యాలను ముందస్తుగా గుర్తించి, అంగన్వాడీల ద్వారా గ్రామస్థాయిలో ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు, శస్త్రచికిత్సలు, థెరపీ, పునరావాస సేవలకు ప్రభుత్వం సంపూర్ణ భరోసా ఇస్తోందన్నారు.సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయనడానికి ఇవే ప్రత్యక్ష సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గారి దిశానిర్దేశంలో వేగవంతమైన నిర్ణయాలతో దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారుల జీవితాల్లో నమ్మకం నింపే పాలన కొనసాగుతోందన్నారు.వైకల్యరహిత, సమాన అవకాశాలతో కూడిన తెలంగాణ నిర్మాణమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మట్టి విక్రమార్క వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఎంపీ బలరామ నాయక్ అనిల్ కుమార్ యాదవ్ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యసాచ్ ఘోష్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన దివ్యాంగుల శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్--2026 విజయవంతానికి సమన్వయమే కీలకం

## -తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

ఈనెల 18 నుంచి 23 వరకు సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (సౌఖ్యాఖీ)--2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ సూచించారు.సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (సౌఖ్యాఖీ)--2026 ఏర్పాట్లలో భాగంగా సోమవారం తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మొత్తం 22 కమిటీలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రతిష్టకు ఈ సైన్స్ ఫెయిర్ మైలురాయిగా నిలవనున్నందున అధికారులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి,నోడల్ అధికారి లింబాజీ , ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, విజయ్ కుమార్,వివిధ కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఖమ్మం సారధి నగర్ కు చెందిన ఎస్.కే. అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారీకంగా కారం, పిండీ మిల్లు నడుపుతున్నారని, దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈ మిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే. వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే. రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు తెలిసిందని, తనకు అర్హత ఉన్నందున ఆ పోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద నూట అరవై నాలుగోవ జయంతి వేడుకలు


అక్షర కలం/భద్రాచలం

ఓం శ్రీ సాయి యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ (సాయిబాబా గుడి) సెంటర్ లో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగౌరవ అతిధులు జగన్మోహన్ రావు, ఆంజనేయ శాస్త్రి, రామరాజు, తులసీదాస్, ఆదినారాయణ,మరియు ఓం శ్రీ సాయి యూత్ సభ్యులు అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరావు, ఏ. నాగు, పి. చిన్నారావు,ఏ. నరేష్, ఎస్. వి. నారాయణ, ఆర్.వెంకటేశ్వర్లు.(వెంకట్),ఎస్. లక్ష్మణ్, జి. కళ్యాణ్,ఏ. శ్రీనివాసరావు, ఎస్. నరేష్, పి. నాగేంద్రం, ఎండి. బాబాజీ, బి. శ్రీనివాసరావు, పి.సీతారామయ్య, బి.ప్రసాద్ రావు, వార్డ్ నెంబర్ రమణ, వార్డ్ నెంబర్ గోపి, పి. గౌతమ్, సాయిరాం, ఏ. సురేష్, ఏ. సాయి, మౌనిక, హర్షిత్ వెంకట సాయి, ఎస్. వంశీకృష్ణ, ఎస్. సాయిరాం, కొల్లు. రవి, జి. రవి, జీవా, పి. నాగార్జున, రఘునాథం, రాజశేఖర్, పి.సాయిరాం, పి. రామకృష్ణ, కే. నాగార్జున, వంశీ,మరియు నైబర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఇమామ్ కుటుంబానికి అండగా ఉంటాం.-మాజీ ప్రిన్సిపల్ వెంకట్రావు.

అక్షర కలం / ఇల్లెందు.

ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలలో అటెండర్ గా పనిచేసిన మృదుస్వభావి, అందరికీ తలలో నాలుక లాగా, విద్యార్థులకు సైతం సహకరించే గుణం కలిగిన షేక్ ఇమామ్ ఇటీవల చిన్న వయసులోనే హార్ట్ ఎటాక్ తో చనిపోయారు. పట్టణంలోని 14వ వార్డు లో నివసించే దివంగతుడు షేక్ ఇమామ్ కుటుంబానికి అండగానిలవాలని ఉద్దేశంతో వారికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరుచూరి వెంకట్రావు, సిబ్బంది జగన్, బాబ్జి, భూపాల్, రాములు, ఆ కళాశాల 2000- 2002 పూర్వ విద్యార్థులైన కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు పెండేకట్ల యాకయ్య దొర, మధు, విజయ్,లు తమ వంతుగా ఆర్థిక సాయంగా 21, వేల పైబడి అందచేశారు.వారి కుటుంబానికి ఎటువంటి అవసరమైన విషయంలో భాగస్వాములం కావటానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పరుచూరి వెంకట్రావు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నాలుగో వార్డ్ లో ముగ్గుల పోటీలు

అక్షర కలం/భద్రాచలం

సోమవారంరోజు న నాలుగోవ వార్డులో శ్రీమతి బండారు తులసి స్మారక సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి డాక్టర్ మౌనిక రెడ్డి,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాలుగోవ వార్డు మెంబర్ బండారు. శరత్ బాబు,ఇరవై వ వార్డు మెంబర్ ఇరప. అనసూయ,న్యాయ నిర్ణేతలుగా కే.లక్ష్మీ,పి.సునీత, శైలజ,ప్రసన్న, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లాయర్ కె. పుష్పలత, వై. పూర్ణిమ, వార్డుమహిళాఅభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు మొదటి. బహుమతి పి. అను, రెండవ. బహుమతి ఏ.కనకదుర్గ, మూడవ. బహుమతి మనీషా, గెలుచుకున్నారు. మరో పది మందికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వటం జరిగింది. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి ఇవ్వటం జరిగింది బండారు. శరత్ బాబు, అన్నారు.




# వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఏదులాపురం సాయి ప్రభాత్ నగర్ లో నిర్వహించిన సంక్రాంతి రంగోలి పోటీల కార్యక్రమంలో పాల్గొని, విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంత్రి పొంగులేటి








అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి సతీసమేతంగా, సోమవారం ఏదులాపురంలోని సాయి ప్రభాత్ నగర్ లో నిర్వహించిన సంక్రాంతి రంగోలి పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా సిరి సంపదలతో, అష్ట ఐశ్వర్యాలతో ప్రజలు నవ్వుతూ సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో 840 మంది మహిళలు పాల్గొన్నారని, ప్రతి ముగ్గు ఒకటికి మించి ఒకటి అద్భుతంగా ఉన్నాయని మంత్రి ప్రశంసించారు.రోడ్డు భద్రత, ఆడపిల్లల రక్షణ, రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అందరికీ తెలియజేసేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే మహిళలకు చాలా సంతోషం కలుగుతుందని అన్నారు. ముగ్గుల పోటీ కార్యక్రమానికి జడ్జిలుగా వ్యవహరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నిస్వార్ధంగా ముగ్గుల పోటీలలో విజేతలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.లిఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ అనేక ఆలోచనలతో ముగ్గుల పోటీల్లో మహిళలు ముగ్గులు వేసారని, సేవ్ ది గర్ల్ చైల్డ్, త్రాగి వాహనాలు నడప రాదు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, దేశ ఆర్మీ మొదలగు వైవిధ్యమైన కాన్సెప్ట్ లతో ముగ్గులు వేసిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహాసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు లో మొదటగా మున్సిపల్ ప్రచార నగార మోగించిన కొక్కు నాగేశ్వరరావ్.

అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు మున్సిపల్ పట్టణ పరిధిలోని మూడో వార్డులో మునిసిపల్ మాజీ తాజా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు మునిసిపల్ ప్రచార నగార మోగించారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్ గా తను చేసిన వార్డులలోని అంతర్గత రోడ్లు, సైడ్ కాలువలు, పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధ, వీధిలైట్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులపై పాలకవర్గం మెడలు వంచి పని చేయించారు. గత మునిసిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పై ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రోత్సాహం, కోకో నాగేశ్వరరావు సహాయం తొ అవిశ్వాస తీర్మానంతో వీగిపోయింది. అప్పట్లో జిల్లాలో ఆ సంఘటన సంచలనం సృష్టించింది. బిఆర్ఎస్ లో ఉన్న తను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆశీస్సులతో ఆ సంఘటన అనంతరం కాంగ్రెస్ లోకి మారిపోయారు. ఇల్లందు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ప్రజల మనిషిగా పేరుపొందిన కొక్కు నాగేశ్వరరావు మూడో వార్డులో సునాశాయంగా గెలుస్తాడనడంలో అతిశయోక్తి లేదని చెప్పవచ్చు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే రిజర్వేషన్ల ను ప్రకటించక ముందే ఆదివారం మూడో వార్డులో మైకు తో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏ రిజర్వేషన్ వచ్చిన విజయం తన వర్గానికే, తనకే అనే ధైర్యాన్ని భరోసాను ఇచ్చిన ఆ వార్డు ప్రజల నమ్మకంతోనే నేడు ఈ ప్రచార నగరాలు మొదలు పెట్టారు. ఈ వార్డులో వాస్తవం కూడా అంతే ఉంది అని చెప్పవచ్చు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రముఖ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్ గుండంపల్లి సతీష్ నాయుడు,పింగళి నరేష్ నాయుడు, వచ్చా వెంకటేశ్వర్లు,కడారి రాజేందర్ యాదవ్, అంజలి స్టూడియో ప్రకాష్, పెద్ద బోయిన స్వాతి తదితర ముఖ్య నాయకులతో ముఖ్యమైన మహిళా మండలి నాయకురాళ్లతో క్రియాశీలక కార్యకర్తలతో ఉత్సాహబ రితంగా ప్రచార పర్వం నిర్వహించారు.



## కొత్త కియా సెల్టోస్ కార్ ను ఆవిష్కరించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**అత్యాధునిక హంగులున్న ఈ మోడల్ మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించిన రామసహాయం**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం నగరంలోని గోపాలపురం వద్ద గల ఆటోమోటివ్ కియా షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సేల్స్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాస్, సర్వీస్ మేనేజర్లు వెంకటకృష్ణ, పవన్ ఈ వాహన ప్రత్యేకతలను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ...మిడ్ సైజ్ ఎస్ యూవీ సెగ్మెంట్లో మంచి ఇంటీరియర్, ఎక్స్ టీరియర్లతో పనోరమిక్ సన్ రూఫ్ తో ఎంతో ఆకర్షణీయంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా కియా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. మన రహదారులకు తగినట్లుగా మోడల్ రూపకల్పన జరిగిందని, బోల్డ్ స్టైలింగ్, వెర్సెటల్ ఇంజన్ ఆప్షన్లను అందిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని షోరూం సిబ్బంది ఘనంగా సత్కరించగా.. సెల్టోస్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ ( టీఏసీ ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.




## చౌడవరంలో నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు.

అక్షర కలం/ సత్తుపల్లి

వేంసూరు మండల పరిధిలోని చౌడవరం గ్రామపంచాయతీ లో నల్లి బోయిన చిన్న కృష్ణ అంజమ్మ, గొర్ల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు 13 మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి గ్రామపంచాయతీ పక్కన గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు . 14 బుధవారం ఉదయం 6 గంటలకు భోగి సంబరాలు ప్రారంభం, ఉదయం ఏడు గంటలకి అల్పాహార విందు ఏర్పాటు చేయు నున్నామని,. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు రానున్నారని, ఈ పోటీలో గెలిచిన వారికి మొదటి బహుమతిగా 3000 రూపాయలు గొర్ల భాను చంద్ర రెడ్డి (రామాలయ కమిటీ అధ్యక్షులు ) రెండో బహుమతిగా 2000 రూపాయలు మారిశెట్టి నరసింహారావు (యూత్ లీడర్) మూడవ బహుమతి వెయ్యి రూపాయలు కొప్పుల మురళి (యూత్ లీడర్ -రాజు గూడెం) వారు బహుమతులు ప్రధానం చేయుచున్నారు. దీనితో పాటుగా ఐదు కన్సలేషన్ బహుమతులు గొర్ల సత్యనారాయణ రెడ్డి (చౌడవరం ఉప సర్పంచ్) ప్రధానం చేయు చున్నారు. ఈ ముగ్గుల పోటీలో కమిటీ వారిదే తుది నిర్ణయమని,ఎవరి ముగ్గులు, రంగులు వారే తెచ్చుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## పేరిందేవి తాయార్ జ్ఞాపకార్థం అన్నదానం, చీరల పంపిణీ

మందమర్రి/ చెన్నూరు జనవరి 12 అక్షరకల ప్రతినిధి:-

పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్య మాతృమూర్తి పేరిందేవి తాయార్ 25వ, వర్ధంతి జ్ఞాపకార్థం సందర్భంగా సివిక్ కాంట్రాక్టు కార్మికులకు చీరలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మందమర్రి పట్టణం పాలచెట్టు పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం అర్చకులు కృష్ణ చైతన్య నిర్వహించిన కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి, తహశీల్దార్ సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద 163 వ, జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. వివేకానంద జయంతి రోజు కృష్ణ చైతన్య మాతృమూర్తి జ్ఞాపకార్థం మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని యువతను సన్మార్గంలో పెట్టేందుకు వారు చేసే సేవా ప్రశంసనీయమన్నారు. యువత ఆశించిన లక్ష్యాలను సాధించేందుకు సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు అనంతచార్యులు, శంకర్రావు, టీం పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో గల వేంకటాచల దివ్య క్షేత్ర స్వయంభు శ్రీ పద్మావతీ గోదా సమేత శ్రీ అద్భుత వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా సోమవారం ఉదయం శ్రీ గోదా రంగనాథస్వామి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణమహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి స్వామి వారి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా దేవతా మూర్తులను పుల మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా భక్తులు దర్శనం చేసుకొని తరించారూ



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 12:**

జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల పాల్గొన్నారు.

## కాలువను నక్ష ప్రకారం చూపాలని ఐబిఈఈ ని కలిసిన సర్పంచ్



**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని వీర్ల చెరువు నుండి కొత్తచెరువు వెళ్లే కాలువ (మిర్ర కాలువ) వరకు పోయే కాల్వను నక్ష ప్రకారం చూపించమని ఆత్మకూర్ సర్పంచ్ బిస్ ధనలక్ష్మి చందర్ గౌడ్ ఇరిగేషన్ ఐ బి ఈ ఈ ని కోరారు. ఐబీఈఈ వెంటనే స్పందించి త్వరలో కాల్వ సమస్యను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీస్ చందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రతి కంఠం పూర్ణచందర్ రాజ్, కోరే బిక్షపతి, గుండె గాని సత్తయ్య, లోడి శ్రీను, లోడి సోములు, నాలుగో వార్డ్ మెంబర్ గడ్డం సతీష్, మహమ్మద్ అజిమోద్దిన్, ఎలిమినేటి ఎలందర్, మాద సత్తయ్య పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే లు బీర్ల అయిలయ్య, కడియం శ్రీహరి

**లింగాల ఘనపూర్ అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో కురుమ సంఘం నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, సంప్రదాయ నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కురుమ సంఘం ఐక్యత, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, కురుమ సంఘానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కురుమ సంఘం ఐక్యత సమాజానికి ఆదర్శం. సంప్రదాయాలు, సంస్కృతి కాపాడుకుంటూ ముందుకు సాగాలి విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధిపై యువత దృష్టి పెట్టాలి తెలంగాణ ప్రభుత్వం అన్ని కుల సంఘాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కురుమ సంఘం అభివృద్ధికి తన పూర్తి సహకారం భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా సంఘ కార్యకలాపాలు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 12:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన



ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం కోటపల్లి





మండలం కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మైనింగ్ ఎడి జగన్మోహన్ రావు, కోటపల్లి మండల తహశీల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆన్ లైన్ లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారులకు తక్కువ ధరకు అధికారికంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వానికి పన్ను నష్టం జరుగుతుందని, సరైన విధంగా ఇసుకను అందించి ప్రభుత్వం పొందే పన్ను ద్వారా మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లలో జిపిఎస్, డ్రోన్, సాటిలైట్ల ద్వారా ఇసుక త్రవ్వకాలు, రవాణా వ్యవస్థను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వినియోగదారులకు సకాలంలో ఇసుకను తక్కువ ధరకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ ఇతర పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి మండలాల వారీగా ఆన్ లైన్ ఇసుక వాహనం బుకింగ్ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ముల్కల్ల ఇసుక రీచ్ నుండి మందమర్రి, క్యాతనపల్లి, ఇందారం ఇసుక రీచ్ నుండి జైపూర్, భీమారం, కొల్లూర్ ఇసుక రీచ్ నుండి కోటపల్లి, చెన్నూరు, వేమనపల్లి ప్రాంతాలకు నిబంధనల ప్రకారం ఇసుక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ట్రాక్టర్లు రైతు పొలాల నుండి వెళ్ళినట్లయితే సంబంధిత రైతుకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి ఇసుక వాహనం ద్వారా సరఫరా చేయడంతో స్థానిక ట్రాక్టర్ నిర్వాహకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటిసారి జరిమానా, 2వ సారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూరు శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో 80లక్షల రూపాయల విలువైన వ్యవసాయ పరికరాలను రాయితీ క్రింద రైతులకు అందజేశారు. మండలంలోని కన్నెపల్లి, లంబాడిపల్లి ఐకెపి సెంటర్ గ్రౌండ్ లో నిర్వహించిన ముగ్గుల పోటీకిలకు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెన్నూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూరు పట్టణంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**రైతులు లాభ సాటి ఆయిల్ పంప్ పంట సాగు వైపు దృష్టి సారించాలి**

**రాములుతండా నుంచి చింతగుర్తి కొర్లబోడు తండా క్రాస్ రోడ్డు వరకు 2.5 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలంలో రాములు తండా నుంచి చింతగుర్తి కొర్లబోడు తండా క్రాస్ రోడ్డు వరకు 2.5 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామానికి 10 లక్షల రూపాయల గ్రాంట్ అందిస్తామని అన్నారు.





ప్రజలకు ఇచ్చిన మాట మేరకు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రభుత్వం నాణ్యమైన చీరలను ఉచితంగా పంపిణీ చేసిందని, పెద్ద వయస్సు గల మహిళలకు ప్రత్యేకమైన డిజైన్ అందించామని అన్నారు. సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఆ ప్రాజెక్టు క్రింద నీళ్ళు వదిలే కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. మండలంలో 3వ పంటకు సైతం సాగునీరు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, రైతులు పెద్ద ఎత్తున పామాయిల్ పంట సాగు చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటతో రైతులకు మంచి లాభాలు వస్తాయని, అంతర్ పంటల క్రింద కూర గాయలు, పత్తి, పప్పులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి రఘునాథపాలెం మండలంలో రోడ్లు వేయిస్తుందని అన్నారు. మండలంలో రోడ్డు కనెక్టివిటీ పెరగడం వల్ల ప్రజలందరికీ చాలా ఉపయోగం జరుగుతుందని తెలిపారు. 2.5 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను గ్రామస్తులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ ఎక్కడ ఎటువంటి పొరపాటు జరిగిన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, రాములు తాండ సర్పంచ్ బానోతు వెంకట్రాం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నది హారతి కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్,

**అక్షర కలం/భద్రాచలం**

పంచభూతాల్లో ముఖ్యమైనది గంగా మాత అని ప్రతి మనిషికి నీరు అనేది చాలా అవసరమని భద్రాచలంలోనిశ్రీసీతారామచంద్రస్వామి కొలువై ఉన్నప్రదేశంలోనిగోదావరి కరకట్టల పక్కన సాంప్రదాయం ఉట్టిపడేలా గోదావరి హారతి నిర్వహించడం వలన గోదావరి నది ప్రాముఖ్యత ప్రజల్లో అవగాహన పెంపొందించి నది సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని చేసి భక్తి భావం పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం నాడు భద్రాచలంలోని గోదావరి కరకట్టల దగ్గర ది రివర్ ఫెస్టివల్ లో భాగంగా ఏర్పాటుచేసిన నదీ హారతి కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించిన అనంతరం నదిహారతి జ్యోతి వెలిగించి అర్చకుల దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులలో భక్తి భావం మరియు స్థానిక సాంప్రదాయాల పరిరక్షణ దృష్ట్యా భక్తులలో ఆధ్యాత్మికత పెంపొందించి నదీ సంరక్షణలో భాగస్వామ్యం చేయడానికి, శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకోవడానికి వేరే రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ప్రతి ఆదివారం గోదావరి అమ్మ నదిహారతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డిసెంబర్ ఇరవై ఏడోవ తారీఖు నాడు ప్రారంభించిన ఈ కార్యక్రమానికి దేవస్థానం అర్చక స్వాములు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగు తుందని, ఇంకా భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించాలని అన్నారు. అనంతరం నదిహారతి కార్యక్రమం తిలకించడానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడానికి వెయ్యి రూపాయలు అర్చక స్వాములకు జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, సిఎస్ఆర్ సమ్మేట్ డైరెక్టర్ సుమంత్, అర్చక స్వాములు రవికుమార్, వజ్జల రవి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఒంటరితనంతో బాధపడుతున్న వయోవృద్ధులు

**జిల్లా కేంద్రం లో డే కేర్ సెంటర్**

**ప్రారంభించడం హర్షించదగ్గ విషయం**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**





**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కోసం డే కేర్ సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్సీ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ శైలజ లు వర్చువల్ గా, ప్రారంభించారు.కాగా నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ డే కేర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనల్లగొండ పట్టణంలో నడిబొడ్డున వున్నా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నందు ఇక్కడ వినోదము కాలక్షేపము ఆటలు, వైద్య, సలహా సూచనలు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి మాట్లాడుతూ డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రెరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందించబడతాయని వయో వృద్ధులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ అరుణ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారిచే నిర్వహణ చేయబడుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్, సుదర్శన్ రెడ్డి, సిడిపిఓ, నిర్మల, చంద్రకళ, ఆశ్రమంజు, కతీజా, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి, నవీన్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమం

**ఆలేరు అక్షర కలం**



ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో వ్యవసాయ యాంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రాయితీపై అందజేస్తున్న యంత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ఆధునిక యంత్రాల వినియోగంతో వ్యవసాయ ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో వార్తాపత్రికలు కీలకం :: ఎస్సై రవి కుమార్

**అక్షర కలం : చిట్యాల**

ప్రజాస్వామ్యంలో వార్తాపత్రికలే కీలకమని చిట్యాల ఎస్సై రవికుమార్ అన్నారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి వారధిలా ఉన్న అక్షర కలం దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఎస్సై రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో 4వ స్తంభంగా ఉండి ప్రజలు చైతన్య పరచటంలో వార్త దినపత్రికలు చాలా ముఖ్యమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ప్రస్తుతం ఉన్న వార్తాపత్రికలు వారిలా ఉండాలని, ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలన్నారు. పత్రికలు సమాజానికి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర చాలా కీలకమని, పత్రికలు



నిస్వార్థంగా నిబద్ధతతో వార్త, కథనాలు రాయాలని, నిజాన్ని నిర్భయంగా వార్తలు రాస్తు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని, అక్షర కలం పత్రిక పేరు ప్రఖ్యాతలు ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర కలం నకిరేకల్ నియోజకవర్గ రిపోర్టర్ కూనూరు మధు పోలీసు సిబ్బంద , ప్రజా నాయకులు పాల్గొన్నారు

# సంక్రాంతికి "భరోసా" లేనట్లే.!

**రైతులకు నిరాశే**

**మున్సిపల్ ఎన్నికల నగారా మోగితే బ్రేక్ పడే అవకాశం**

**జిల్లా వ్యాప్తంగా 526968 మంది రైతులు... 717.42 కోట్లు**

**భరోసా సొమ్ము ఫిబ్రవరిలోనే అందే అవకాశం**

**బోనస్ కూడా కొందరికే జమ**

**సుమారు 24 వేలకు మంది రైతులకు 54.60 కోట్లు పెండింగ్**

**పెదవి విరుస్తున్న రైతులు**




**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

సంక్రాంతికి రైతు భరోసా దక్కుతుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. రైతు భరోసా ఇవ్వటానికి ఆర్థిక వనరుల సమీకరణలో ఉన్నామని నెలాఖరులోపు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతులు సంక్రాంతికి భరోసాపై ఆశ వదులుకున్నారు. రైతు భరోసా కింద యాసంగి ఆర్థిక సహాయం నవంబరు, డిసెంబరు నెలల్లో అందాల్సి ఉండగా సంక్రాంతికి ఇస్తామని పాలకులు మొదట్లో ప్రకటించారు. సంక్రాంతి వచ్చినా స్పందన లేకపోవటంపై రైతులు పెదవి విరుస్తున్నారు. ఈ నెలాఖరు కూడా ఇస్తారన్న నమ్మకం లేదని వారు అంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 526968 మంది రైతులకు రూ.717.42 కోట్ల మేర రావాల్సి ఉంది.

### మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో...

జనవరి చివరి నాటికి మున్సిపల్ ఎన్నికల నగరమోగనున్న నేపథ్యంలో రైతు భరోసా కు బ్రేక్ పడే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఒక వేళ ప్రభుత్వం ఇవ్వాలనుకున్నా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిధుల విడుదల సాధ్యం కాకపోతే భరోసా సొమ్ము ఫిబ్రవరిలో ఎన్నికలు పూర్తయితే గానీ రైతులకు అందే అవకాశం లేదు.

### బోనస్ కొందరికే..

పంచాయతీ ఎన్నికల పుణ్యమాని రైతులకుగత ఖరీఫ్ పంటకు సంబంధించిన బోనస్ ను ప్రభుత్వం రైతుల ఖాతాకు జమ చేసింది. ధాన్యం అమ్మిన కొందరికి బోనస్ పడలేదు. గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 31 వేల మంది రైతులకు గాను 72 కోట్ల బొనస్ చెల్లించాల్సి ఉండగా కేవలం 6280 మంది రైతులకు 17 కోట్ల 40 లక్షల మాత్రమే చెల్లించారు. 24 వేలకు మంది రైతులకు ఇంకా 54.60 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీంతో రైతు భరోసా ఇస్తే బోనస్ ఇవ్వరు.. బోనస్ ఇస్తే భరోసా ఇవ్వరు అన్న విధంగా పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ పెద్దలు ఆశ పెట్టటం.. కాస్త ఆగండి అనటం, పరిపాటిగా మారిందని రైతులు వాపోతున్నారు.

### చేతిలో చిల్లిగవ్వలేదు....

**పల్లె అంజనేయులు (రైతు నాంపల్లి మండలం)**

యాసంగి సీజన్ మొదలైంది, ఎరువులు కొనడానికి చేతిలో చిల్లిగవ్వ లేదు. ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు సాయం సకాలంలో అందితే వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లే అవసరం ఉండదు. ప్రభుత్వం స్పందించి వెంటనే మా ఖాతాల్లో డబ్బులు వేయాలి.

# ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిష్కరించండి

**గతం లో 4600 ఫిర్యాదులు పెండింగ్**

**జిల్లా అధికారులు ఈ సంఖ్యను 1699 కి తగ్గించారు**

**వచ్చే వారం నాటికి 500 కు రావాలి**

**60 రోజులకు మించిన ఫిర్యాదులు 100 కన్నా ఎక్కువ పెండింగ్ లో ఉండరాదు**

**గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి**

**ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డుల జాబితాను ఈనెల 20 లోగా పంపండి**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**ప్రభుత్వ శాఖలన్ని ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశం**



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**





ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రజవాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఇర్యాదులను స్వీకరించారు. గతవారం ప్రజావాణి ఫిర్యాదుల సమీక్ష సందర్భంగా జిల్లాలో మొత్తం 4600 ఫిర్యాదులు పెండింగ్ లో ఉండగా, ఈ వారంలో ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు పరిష్కరించి జిల్లా అధికారులు ఈ సంఖ్యను 1699 కి తగ్గించారని, వీటి సంఖ్య వచ్చే వారం నాటికి 500 కు రావాలని, ఇకపై ప్రతివారం స్వీకరించే ఫిర్యాదులలో 60 రోజులకు మించిన ఫిర్యాదులు 100 కన్నా ఎక్కువ పెండింగ్ లో ఉండ రాదన్నారు. జిల్లా అధికారులు మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈనెల 18లోగా ముఖ్యఅతిథి సందేశానికి శాఖలు నివేదికలను పంపించాలని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులకు జాబితాను ఈనెల 20 లోగా పంపించాలని, జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభయానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అద్దె భవనాలలో ఉండే ప్రభుత్వ శాఖలన్ని ప్రభుత్వ భవనాల్లోకి మారాలని, 30 ప్రభుత్వ శాఖలు అద్దె భవనాలలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందుకుగాను శాఖలలో ఖాళీ ఉన్నా చోట అద్దె భవనాలల్లో ఉన్న కార్యాలయాలను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా రైతులను చైతన్యం చేయాలని, రైతులందరికీ భూసార ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, పంటల మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని, వ్యవసాయ యాంత్ర పరికారణాలను రైతులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ధాన్యం సేకరణ పూర్తయినందున రైతులకు చెల్లింపులను పెండింగ్లో లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అదనపు ఎస్పీ రమేష్, తదితరులు హాజరయ్యారు. కాగా ఈ సోమవారం 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.

## వయోవృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన సీఎం



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

తెలంగాణ రాష్ట్రం లోని వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పలు జిల్లాల్లో, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ను సోమవారం సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని బీబీనగర్ లో ప్రారంభించిన డే కేర్ సెంటర్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధులకు అవసరమైన కిచెన్, వైద్యుల కోసం ప్రత్యేక గది, విశాలమైన హాల్, క్యారమ్స్, టెన్నిస్, చెస్ వంటి ఆట పరికరాలు, ఒక చిన్న లైబ్రరీ, ఇతర ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో వున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వయోవృద్ధులు ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడుతూ డే కేర్ సెంటర్ ప్రారంభించడం చాలా సంతోషంగా వుందని ఈ డేకేర్ సెంటర్లో యాబై మంది వృద్ధులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఈ కేంద్రాలకు వచ్చే వృద్ధులకు పోషకాహారం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాగి జావ, తాజా పండ్లు, పండ్ల రసాలు, ఉప్మా, టీ, బిస్కెట్లు వంటివి అందిస్తారు. ఈ బహుళ సేవల డేకేర్ సెంటర్లు వృద్ధుల జీవితాల్లో ఒక కొత్త వెలుగును నింపుతాయన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి నర్సింహా రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వయోవృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప ముందడుగు వేసిందన్నారు. ఒంటరిగా ఉంటున్న వృద్ధుల కోసం రాష్ట్రవ్యాప్తంగా డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని , ఒంటరి జీవితం గడుపుతున్న వృద్ధుల కోసం తొలి దశలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 37 కేంద్రాలను నెలకొల్పారని ఆయన అన్నారు. ఈ కేంద్రాల్లో వృద్ధులు పగలంతా గడపడానికి అన్ని రకాల సౌకర్యాలు కలిపిస్తారని తెలియచేసారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, బీబీనగర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ బాలాజీ, డివిజన్ ఛైర్మన్ సద్ది వెంకటరెడ్డి , వయోవృద్ధుల సంక్షేమ భవనం ప్రెసిడెంట్ సత్యనారాయణ, లింగా రెడ్డి, ఆగమయ్య, మనోహర్, అల్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంజయ్య, జిల్లా సంక్షేమ ఆధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి .

### ....ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క

### పనుల ప్రగతిపై వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



తెలంగాణ సమాజం ప్రపంచంతో పోటీపడే విధంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. సోమవారం డిప్యూటీ సీఎం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రావీణ్య అదనపు కలెక్టర్లు పాండు, మాధురి, రెవిన్యూ డివిజినల్ అధికారి రాజేందర్, డిఇఓ వెంకటేశ్వర్లు , టీజీ ఈ డబ్ల్యూ ఐ డి సి డిప్యూటీ ఈ ఈ రాజు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కో జిల్లా వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాల స్థితిగతుల గురించి డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ వేదికలైనా కూడా తెలంగాణ ప్రాంత విద్యార్థులు ప్రతిభా, పాటవాలను ప్రదర్శించి ఉజ్వల భవిష్యత్తు పొందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను మంజూరు చేసిందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా బోధన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఈ విద్యా సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీ.సీ., మైనార్టీ అనే విభజన రేఖలను చేరిపివేస్తూ, అన్ని వర్గాల వారు ఒకే చోట నాణ్యతతో కూడిన విద్యా వసతి పొందేలా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీటి నిర్మాణాలు త్వరితగతిన జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.



తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని, ఎక్కడైనా భూసేకరణ సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని దిశానిర్దేశం చేశారు. పనులు ప్రారంభమైన జిల్లాలలో క్రమం తప్పకుండా పనుల ప్రగతిని క్షేత్రస్థాయి సందర్శన ద్వారా పర్యవేక్షించాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయని, మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగుతూ, నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా మిషన్ మోడ్ లో కృషి చేయాలన్నారు. ఈ సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలు నాణ్యతతో, నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున సకాలంలో వీటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడైనా స్థల సేకరణ విషయమై ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయన్నారు. అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండలం బస్వాపూర్ లో పాఠశాల పనులు కొనసాగుతున్నాయని, నారాయణఖేడ్, పటాన్చెరు నియోజకవర్గాలలో అగ్రిమెంట్ స్టేజీలో ఉన్నట్లు తెలిపారు.

## ధన్వాడ నుంచి బైక్ ర్యాలీగా నాయకులు



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,12)

ధన్వాడ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని ధన్వాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాలమూరులో గెలిచిన గ్రామ సర్పంచ్లకు ఓడిన గ్రామ సర్పంచ్లకు వార్డు సభ్యులకు నిర్వహించనున్న. కేటీఆర్ సన్మాన సభకు హాజరుకావడానికి ధన్వాడ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బైక్ ర్యాలీగా శనివారం ఉదయం పెద్ద సంఖ్యలో బయల్దేరారు. మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో వార్డ్ సభ్యులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధన్వాడ మండల పట్టణ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఆధ్వర్యంలో సాగిన ఈ ర్యాలీలో శాంతికుమార్, సుధీర్ కుమార్ రావు, కంసాన్పల్లి శంకర్, శివారెడ్డి, ఆంజనేయులు, తిరుమలేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, రోడ్లు--భవనాలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖలతో పాటు వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు.



చిన్నపాటి లోపాలు కూడా తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ పరేడ్, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంతో సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు తెలిపారు. వేదిక అలంకరణ, సౌండ్ సిస్టమ్, సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటోకాల్ అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉండాలని, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించాలని అన్నారు. అలాగే పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర వైద్య పరిస్థితులకు సిద్ధంగా ఉండేందుకు వైద్య సిబ్బందిని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖను ఆదేశించారు . ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలు, అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీఎస్పీ సత్య గౌడ్, ఆర్డీవో రాజేశ్, ఈడీఎస్సీ కార్పొరేషన్ రామాచారి, సోషల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో పద్మ, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని వసంత కుమారి తోపాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల తుది ఓటర్ లిస్టులను అందుబాటులోకి తెచ్చిన మున్సిపల్ సిబ్బంది

నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి 12



నర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నహాల్లో నేపథ్యంలో ప్రస్తుతం 20 వార్డులను కలిగి ఉంది ఈ వార్డుల సంఖ్య ముఖ్యంగా స్థానిక పరిస్థితులను బట్టి మారుతూ ఉంటుంది కానీ అధికారిక సమాచారం ప్రకారం ఇది 20 వార్డులతో కూడిన పురపాలక సంఘం అని అందరికి తెలిసిన విషయమే మున్సిపల్ ఎన్నికల సన్నహాలో భాగంగా ఫోటోలతో కూడిన తుది ఓటర్ లిస్టులను అందుబాటులో ఉంచిన మున్సిపల్ సిబ్బంది తమ మున్సిపల్ కార్యాలయంతో పాటు తాసిల్దార్ ఆర్డీవో కార్యాలయలలో కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని కోరారు.

## అర్బన్ పార్క్ లో వున్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోతుల ఆహార సేకరణ కేంద్రం ఏర్పాటు

నర్సాపూర్ ప్రతినిధి అక్షర కలం జనవరి 12

నర్సాపూర్ అర్బన్ పార్కులో వున్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోతుల ఆహార సేకరణ కేంద్రం ఏర్పాటు చేసిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ కోతులకు అడవుల్లో ఆహారం దొరకపోవడం వలన గ్రామాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయి ప్రజలు కోతుల వలన భయభ్రాంతులకు గురవుతున్నారు బడికి వెళ్లే పిల్లలు కోతులకు భయపడి బడికి వెళ్లకుండా మారం చేస్తున్నారు ద్విచక్ర వాహనంపై వెళ్లేవారిని వెంబడించడం వలన ప్రమాదాలకు గురవుతున్నారు కోతుల బెడదపై ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు ఫౌండేషన్ వారు తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఎల్లవేళలా మా సహాయ సహకారాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ సాని సురేష్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షులు నాగేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కార్మెల్ అకాడమీలో వార్షిక క్రీడోత్సవాలు, సంక్రాంతి రంగవల్లి పోటీలు

మందమర్రి/ చెన్నూరు జనవరి 12 అక్షర కలం ప్రతినిధి:-

వార్షిక క్రీడలను కార్మెల్ అకాడమీలో ఘనంగా ప్రారంభించారు. మందమర్రి పట్టణం కార్మెల్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన 2026 సంవత్సర వార్షిక క్రీడోత్సవాలకు కార్మెల్ ఎడ్యుకేషనల్ ప్రెసిడెంట్ సిస్టర్ మారియా అగాస్టీన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఇందులో భాగంగా 800, 400, 200 మీటర్ల పరుగు పందాలతో పాటు, షార్ట్ ఫుడ్ రిలే పోటీలను నిర్వహించారు. అనంతరం 26 సెప్టెంబర్ 1998లో పిఈటి గా విధుల్లో చేరి విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచుతూ, మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం కలిగేలా క్రీడలు ఉపయోగపడతాయని విద్యార్థులను చైతన్య పరుస్తూ క్రమశిక్షణతో తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు కే. అమర్ ఈ సంవత్సరం తో పదవి విరమణ పొందబోతున్న సందర్భంగా ఆయనకు శాలువా కప్పి కిరీటం ధరింపజేసి ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా





పాఠశాల డైరెక్టర్ ఫాదర్ జే.వి.ఆర్ రెక్స్ మాట్లాడుతూ.. కార్మెల్ వార్షిక క్రీడలు, సంక్రాంతి పండుగ, పదవి విరమణ పొందబోతున్న సన్మానాలతో కలిపి ఆటల పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచి, ఓటమితోనే నిజమైన ధైర్యం లభిస్తుందని, గెలుపు కోసం విద్యార్థులు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలని సూచించారు. విద్య క్రమశిక్షణ విధేయతలతో పాటు ఆటల పోటీలు పండుగల సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





( అక్షర కలం,నారాయణపేట, జిల్లా రిపోర్టర్,జనవరి 12 )

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మరికల్ శాఖ ఆధ్వర్యంలో 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరికల్ పూర్వ ఏబీవీపీ నాయకులు మంగలి వేణుగోపాల్ ,జి.రాజేష్ యాదవ్ , చెన్నయ్య,పోలమణి రమేష్,సీమ శివకుమార్ బొందలకుంట రాజు,పాల్గొన్నారు. మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత చరిత్రను తెలియజేస్తూ మరియు దేశంలోని విద్యార్థినీ విద్యార్థులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని జీవించాలని అలాగే సంకల్పానికి సాహసంతోడైతే యువత మరో ప్రపంచం సృష్టిస్తుంది. తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యజ్ఞ భారత్,నగర ఉపాధ్యక్షులు సురీటీ.బన్నీ, వసంత్ కుమార్, రవి, వెంకటేష్, శివానంద్, తదితర కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో.....

మరికల్ గ్రామ సర్పంచ్ ,వార్డు సభ్యులకు ఘన సన్మానం....

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,జనవరి 12,)

మరికల్ మండల కేంద్రంలోని యువకమండలి ఆధ్వర్యంలో సోమవారం నాడు స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువక మండలి




అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోను గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువతలో దేశభక్తి, స్వామి వివేకానంద స్ఫూర్తిలను స్మరించాలన్నారు. కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాములు మాట్లాడుతూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. అనంతరం మరికల్ గ్రామ యువకుమండలి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచుకు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, నాయకులు మరికల్ గ్రామ వార్డు సభ్యులు మరికల్ యువత యువకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలు



**అక్షర కలం సూర్యాపేట**



ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంతి వర్యులు రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , ఎస్.సి. మరియు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ గారు, డైరెక్టర్ శైలజ వర్చువల్ గా, జిల్లా నందు జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు గారు ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్ సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీనియర్ సిటిజన్స్ కొరకు డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రేరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందించబడినని, వయో వృద్దులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ జిల్లా సంక్షేమ శాఖ మరియు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్, హమీద్ ఖాన్, రెడ్ క్రాస్ చైర్మన్ కోటేశ్వరి, పెద్దిరెడ్డి గణేష్ రెడ్ క్రాస్ జిల్లా ట్రెజరర్, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ తోట శ్యామ్, గూడ రమేష్,రమాదేవి, బైరూ వెంకన్న, డాక్టర్ దుర్గాబాయి, శశిధర్, మీలా మహదేవ్, పొనుగోటి నిర్మల యూత్ రెడ్ క్రాస్ ఈశ్వర్ చంద్ర, పి భాస్కర్, సౌమ్య, వినోద్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి

**క్రీడల పట్ల అవగాహన పెంచాలి**

**రాష్ట ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది.**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 12 అక్షర కలం**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి స్థానిక అయ్యప్ప దేవాలయం వరకు యువతకు క్రీడల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా యువజన మరియు క్రీడా ప్రాధికార సంస్థ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూయువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడల పట్ల అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు, జిల్లా స్థాయి వరకు అలాగే రాష్ట స్థాయి వరకు రెండోవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 ద్వారా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టార్చ్ ర్యాలీ అనే నేపథ్యంలో రాష్ట వ్యాప్తంగా క్రీడల్లో యువత ముందుకు రావాలని తెలంగాణ రాష్టం పేరును మరింత ముందుకు తీసుకెళ్లానే సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, యువత, పలు క్రీడా సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి**

**అక్షరకలం, నల్గొండ**

వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద 164 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆయన అదనపు ఎస్పి రమేష్ తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాడని, అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలలో తన బోధనల ద్వారా భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాడని అన్నారు. ఆయన ఇచ్చిన సందేశానికి ఆకర్షితులైన యువత ఇప్పటికీ ఆయన బోధనలను పాటిస్తున్నారని, జాతి నిర్మాణంలో ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. అదనపు ఎస్పి రమేష్ మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి మీర్ అక్బర్ అలీ, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పరుశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానందుడు

**మత్తు పదార్థాలకు దూరంగా యువత**

**ఆరోగ్యకర జీవనశైలితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో నైతిక విలువలు, బాధ్యతా భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు .కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరెట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట ప్రభుత్వం అండగా ఉంటుంది-- సీఎం రేవంత్ రెడ్డి

## వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**





దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కుటుంబంలా అండగా నిలిచి మానసిక ఉత్సాహాన్ని అందించే లక్ష్యంతో ప్రణామ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ



కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను సీఎం ప్రారంభించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో పట్టణంలోని మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా ప్రాంగణంలోని డే కేర్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి తో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం డే కేర్ సెంటర్లను ప్రారంభించిందని తెలిపారు. వృద్ధులు మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా గడపడానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను జిల్లా సంక్షేమ అధికారి,మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ డే కేర్ సెంటర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ పని దినాల్లో పనిచేస్తుందని తెలిపారు. వయోవృద్ధుల విజ్ఞానం, వినోదం కోసం లైబ్రరీ, టీవీ సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మానసిక ఉల్లాసం కోసం క్యారం, చెస్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రముఖ వైద్యులచే ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ప్రతిరోజూ ఉచితంగా టీ, స్నాక్స్ అందించడం జరుగుతుందని వెల్లడించారు. కేంద్రంలో ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే వృద్ధులు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల కోసం ఇంత మంచి సదుపాయాన్ని కల్పించడం వారి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులందరూ ఈ డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా సంక్షేమ అధికారి లలిత కుమారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ వనజా రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సిడిపిఓ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గం లో పూర్తయిన మొదటి రెండు ఇందిరమ్మ ఇళ్లు

**గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

... సంగారెడ్డి నియోజకవర్గం లో సదాశివపేట మండలం ఆత్మకూరు, కంబాలపల్లి లో మొదటి రెండు ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయి. సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గృహ ప్రవేశాలకు హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కన్న తల్లి వంటిదని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం చేసిందన్నారు. ఒక ఊరి వారికి మరో ఊరిలో డబుల్ బెడ్ రూం కేటాయించిందని, ఎలాంటి సౌకర్యాలు కల్పించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షలు కేటాయించి ఉన్న ఊరిలోనే ఇంటి కలను సాకారం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు దారులకు డబ్బులు వస్తాయో రావో అన్న అనుమానం అక్కర్లేదని ప్రతీ ఒక్కరికీ 5 లక్షల రూపాయలు వస్తాయన్నారు. ఇంకా దరఖాస్తు చేయని వారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ నికిత బింబాధర చారి, మాజీ సర్పంచ్ గంగన్న, హౌజింగ్ డీఈ మాధవ రెడ్డి, ఏఈ రేష్మ, కంబాలపల్లి సర్పంచ్ ఇందురి భారతమ్మ బాబు, ఆత్మకూరు ఉప సర్పంచ్ అశోక్ , కంబాలపాల్లి ఉప సర్పంచ్ పార్వతమ్మ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసబ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణికి 20 ఫిర్యాదులు.



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, జనవరి,12)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ఆఫీస్ను అందరూ అధికారులూ అప్డేట్ చేసుకోవాలి అని కలెక్టర్ అధికారులనూ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను డిప్యూటీ కలెక్టర్ లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి-కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

జిల్లా లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు, ఇళ్లు త్వరగా పూర్తి చేసుకొని, గృహ ప్రవేశాలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు కోరారు. సోమవారం బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని, పూర్తి చేసిన వెంటనే డబ్బులు వారి వారి ఖాతాలో జమ అవుతాయన్నారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కాబట్టి గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు ఐనంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. మిగిలిన ఇండ్లను త్వరగా పూర్తి చేసేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిలను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్షర కలం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన నారాయణపేట డిపిఆర్ఓ మహమ్మద్ రషీద్ :



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,12)**

అక్షర కలం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ను నారాయణపేట డిపిఆర్ఓ రషీద్ షేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగింది ఈ విషయమై వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్న అక్షర కలం దినపత్రిక పని చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలను పూర్తి అవగాహన ద్వారా వార్తలు రాసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. పత్రికా స్వేచ్ఛ చాలా గొప్పదని అలాంటి స్వేచ్ఛను స్వార్థానికి వినియోగించి దుర్విని దుర్వినియోగం చేయరాదని వారు గుర్తు చేశారు. సమస్యను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పూర్తి విశ్లేషణ ద్వారా పత్రికలు రాయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా డిపిఆర్ఓ రషీద్, కార్యాలయ సిబ్బంది, అక్షర కలం దినపత్రిక నారాయణపేట జిల్లా రిపోర్టర్ సయ్యద్ మైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరికెళ్తున్నారా.. జాగ్రత్త..!

**- పోలీస్ వారి సూచనలు తప్పక పాటించండి: ఎస్సై భూమేష్**

**మందమర్రి/ చెన్నూరు జనవరి 12 అక్షర కలం ప్రతినిధి:-**

ఊరికెళ్తున్నారా..జాగ్రత్త..! పోలీస్ వారి సూచనలు పాటించండి. సంక్రాతి పండగకి నిత్యం అప్రమత్తంగా ఉండండి, మీరు తీసుకునే జాగ్రత్తే, మీ ఇంటినీ రక్షిస్తుంది, మీ నివాస ప్రాంతాలలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ తెలిపారు. ఈ సందర్బంగా రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాబోయే సంక్రాతి పండుగ సందర్భంగా సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు, ఆపార్టుమెంట్ వాసులు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దొంగతనాల నియంత్రణకు కోసం పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అన్ని చర్యలు చేపట్టామన్నారు. సిబ్బంది నిత్యం గస్తీ తిరుగుతున్నారని, అదేవిధంగా ఈ సమయంలో పట్టణ ప్రజలు సైతం పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలు అరికట్టెందుకు గాను సహకరించలనీ, ఈ క్రింది సూచనలు పాటించాలని,

**పట్టణ ప్రజలకు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు.**

మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచండి, పండుగను సురక్షితంగా జరుపుకోండి. ఊరికి వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో పెట్టవద్దు, అలాగే ఇతరులకు అందుబాటులో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలని, సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ఉత్తమం. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. మేము, వివరాలు నమోదు చేసుకొని మీ ఇళ్లపై నిత్యం నిఘా ఏర్పాటు చేస్తాం.




మీ వాహనాలను వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్ కు లేదా చెట్లకు లాక్ చేయడం మంచిదని, ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. మీరు ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదనే విషయం గమనించలన్నారు. మీ కాలనీళ్ళో ఎవరైనా, కొత్తవ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. లేదా డయల్ 100 కు కాల్ చేయండి. పట్టణ ప్రజలందరు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలను నియంత్రించడంలో సహకరించలన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులపై సర్పంచులు వేధింపులు ఆపాలి

### సమస్యల పరిష్కారానికి 17న ఎంపీడీవో, 27న కలెక్టరేట్ ధర్నాలు జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ




**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

గ్రామపంచాయతీ కార్మికులపై ఇటీవల ఎన్నికల్లో గెలిచిన కొత్త సర్పంచ్ ల వేధింపులు ఆపాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. సోమవారం యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నల్గొండ దొడ్డి కొమరయ్య భవన్ లో పొన్న అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున మల్టీపర్పస్ వర్కర్స్ ను ఎన్నికల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు తమకు నచ్చిని వారిని తొలగిస్తామని వేధింపులకు గురి చేస్తున్నారని వీటిని ఆపే విధంగా జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పంచాయతీ కార్యదర్శులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సంవత్సరాల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సిన సర్పంచులే గెలవగానే తొలగిస్తామని వేధించడం బెదిరించడం ఏరకమైన న్యాయమని ప్రశ్నించారు. సర్పంచులు పంచాయితీ పాలన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఇప్పటికే కొన్ని మండలాలలో అనేక గ్రామపంచాయతీలో ఇలాంటి ఘటనలు యూనియన్ దృష్టికి వచ్చాయని దీని నివారించడం కోసం జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ కార్మికులను తొలగించకుండా వేధించకుండా సర్కులర్ ద్వారా తగిన ఆదేశాలను జారీ చేయాలని లేకపోతే ఈ నెల 17న ఎంపిడిఓ, 27న కలెక్టరేట్ ధర్నాలులి అప్పటికి స్పందించకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ, సింగపంగా లింగమ్మ,కొండేటి నరసయ్య, పి. సర్వయ్య, మాందాస్ సైదులు, సురేష్, ఎర్ర అరుణ, నాంపల్లి శంకర్, పాలడుగు చంద్రయ్య, యాదయ్య, సైదమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైనాడ్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ గారి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్: జనవరి 12, ( అక్షర కలం న్యూస్):**

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వైనాడ్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా మీర్పేట్ చౌరస్తాలో ప్రియాంక గాంధీ గారి జన్మదిన వేడుకలను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ,పీసీసీ మెంబెర్ అమరేంద్ర రెడ్డి ,మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ్ , మీర్పేట్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ కవిత బాల్ రెడ్డి , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ , హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్ ,మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు పద్మ, అరుణ దేవి, గంగమ్మ,మీర్పేట్ సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర్ చారి, శేఖర్ రెడ్డి, పరుశరామ్, సుభాష్ రెడ్డి,మురలి గౌడ్, సైదులు యాదవ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య పూరి ఫణిగిరిలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం:

**ముఖ్య అతిథిగా డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్ యాదవ్:**

**హైదరాబాద్: జనవరి 12, ( అక్షర కలం న్యూస్):**



చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైతన్య పూరి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్ యాదవ్ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. గుడి చైర్మెన్ కృష్ణ రెడ్డి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో అజయ్, శ్రీనివాస్ , నరసింహ రెడ్డి ఎస్ ఆర్ ఎల్ కాలనీ అధ్యక్షుడు, సుధాకర్, రాజేష్ పాల్గొన్నారు.

## అక్షర కలం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ పరితోజ్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

అక్షర కలం దినపత్రిక జిల్లా క్యాలెండర్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనన్నా, సమాజంలో పత్రికల పాత్ర కీలకమని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర కలం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వెంకటేశ్వర్, సీనియర్ జర్నలిస్టులు విలాస్, ఈశ్వర్, పరంజ్యోతి, లక్ష్మణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి

**ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం చేయాలి:**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**అక్షర కలం నిర్మల్**

ప్రజల నుండి వచ్చే ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా మండలాల వారీగా పెండింగ్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

**ముఖ్యమంత్రి పర్యటన - అధికారులకు దిశానిర్దేశం:**

త్వరలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం, నివేదికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే, జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 'అటల్ పెన్షన్ యోజన' (ఏపీవై) అమలులో జిల్లా 107 శాతం నమోదు సాధించినందుకు గాను, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ను కలెక్టర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం, జిల్లా అధికారుల సంఘం నూతన క్యాలెండర్ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవజాత శిశువుల మరణాలను తగ్గించాలి

**జిల్లా వైద్యాధికారి వసంత్ రావు**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

రాష్ట్ర కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాలకు అనుగుణంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమక్షంలో డి సి హెచ్ ఎస్ మరియు ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్, ప్రోగ్రాం ఆఫీసర్ తో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశంలో జిల్లాలో నవజాత శిశువుల మరణాల సంఖ్యను తగ్గించడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడం జరిగింది .ప్రతి 1,000 జననాలలో 18 మంది నవజాత శిష్యులు మరణిస్తున్న సంఖ్యను 10 వరకు తగ్గించాలని దానికై తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు కార్యాచరణ గురించి సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవీనూ ఐతీ. వీ. వసంతరావు, ఐజనూ డాక్టర్ షరీఫ్, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్, పీడియాట్రీషియన్స్ , గైనకాలజిస్ట్ గ్రూ డాక్టర్ నాగ నిర్మల , డాక్టర్ శశాంక్ పాల్గొన్నారు



# ప్రభుత్వ ఆస్పత్రి నందు వైద్యులు, మందులు అందుబాటులో ఉండాలి.....





### ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన....

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పి కే నరసింహ.

**అక్షర కలం సూర్యాపేట**

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్యులు,అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా ఎస్పి కే నరసింహ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని జాతీయ రహదారి 65 మీదుగా ఎక్కువ వాహనాలు ప్రయాణం చేస్తున్నాయని అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే తక్షణమే వైద్య సేవలు అందించేలా అన్ని రకాల వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, తగ్గిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఫార్మసీ స్టోర్ పరిశీలించి అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని, మెడిసిన్స్ అయిపోకముందే తెప్పించుకోవాలని సూచించారు. ఏరకమైన జబ్బుతో ఇబ్బంది పడుతున్న వారు ఓపి సేవలు తీసుకుంటున్నారని కలెక్టర్ వైద్యులను అడగగా సాధారణ జ్వరం, జలుబు తో ఇబ్బంది పడుతున్న వారు వస్తున్నారని వైద్యులు వివరించారు. హాస్పిటల్ కు వచ్చిన సందర్శకులను వైద్య సేవలు మంచిగా అందిస్తున్నారా?, మందులు ఇస్తున్నారా? అని అడగగా మంచిగా వైద్య సేవలు అందిస్తున్నారని అలాగే మందులు ఇస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు . కలెక్టర్ వెంట సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ లు గీత వాణి, వినయ్, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళల నుంచి విశేష స్పందన



**అక్షర కలం నిర్మల్**

ఖానాపూర్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన వచ్చింది. గాంధీ నగర్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో 76 మంది హాజరు కాగా, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మేస్ రవితేజ, సుంకరిపెల్లి ప్రవీణ్, దాసరి సాయిరాజ్, ద్యావతి సంజీవ్, సొరపాక చంటి, సొరపాక అరుణ్, తదితరులునారు.

## నిషేధిత చైనా మాంజా విక్రయం.. ఆరుగురిపై కేసు నమోదు. సీఐ వెంకట్

**అక్షర కలం సూర్యాపేట**

సంక్రాంతి పండగ వేళ నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై సూర్యాపేట పోలీసులు కొరడా ఝుళిపించారు. సూర్యాపేట పట్టణంలో చైనా మాంజా అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారంతో సీఐ ఏ. వెంకట్ ఆదేశాల మేరకు ఎస్ఐలు శివతేజ్, మహేంద్రనాథ్, ఏడుకొండలు తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులు తమ షాపుల్లో రహస్యంగా మాంజా విక్రయిస్తూ




పట్టుబడ్డారు.వారి వద్ద నుంచి సుమారు 32 చైనా మాంజా బండిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ మాట్లాడుతూ.. పర్యావరణానికి, పక్షులకు మరియు మనుషులకు ప్రాణసంకటంగా మారిన చైనా మాంజాను విక్రయించినా లేదా ఉపయోగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ:

**– ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పత్రికలు పని చేయాలి: ఎంపీడీవో పృథ్వీరాజ్**



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 12)**

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం అక్షర కలం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను మరికల్ ఎంపీడీవో పృథ్వీరాజ్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలంటే పచ్చ గల పాత్ర కీలకమని అన్నారు. పత్రికలు నిస్వార్థంగా నిబద్ధతతో, వాస్తవ కథనాలతో ప్రజలను చైతన్య పరచాలని వారన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జరిగిన పత్రికల పాత్ర చాలా ముఖ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో పృథ్వీరాజ్, బసప్ప, అక్షయకలం జిల్లా రిపోర్టర్, సయ్యద్ మైనొద్దీన్, రిపోర్టర్ ఇమామ్,తదితరులు పాల్గొన్నారు.

## అక్షర కలం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ :

**– ప్రజా సమస్యలపై పత్రికలు నిస్వార్థంగా నిబద్ధతతో స్పందించాలి: – మరికల్ ఎస్సై రాములు :**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,12)**

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు మరికల్ ఎస్సై రాములు చేతుల మీదుగా అక్షర కలం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ప్రతి సమస్యను సంపూర్ణ అవగాహనతో వార్తను రాసే విధంగా ముందుండాలని ఆయన తెలిపారు. నిష్పక్షపాతంగా వార్తను రాయాలని ఆయన కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాములు, అక్షర కలం జిల్లా రిపోర్టర్ సయ్యద్ మైనొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## అక్షర కలం , దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ :

**– ధన్వాడ మండల తాహసిల్దార్ సింధుజ :**



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, జనవరి 12)**

ధన్వాడ : నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అక్షర కలం దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్క రణ కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ సింధుజ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ విషయమై వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా దినపత్రికలు ఉండాలని ఆమె సూచించారు. దినపత్రికల్లో వచ్చే కథనాలకు ప్రజలు స్పందిస్తారని కాబట్టి ప్రతి వార్త నిస్వార్థంగా నిబద్ధతతో పరిపూర్ణ అవగాహనతో రాయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సింధుజ, డిప్యూటీ తాసిల్దార్, సిబ్బంది, అక్షర కలం నారాయణపేట జిల్లా రిపోర్టర్ సయ్యద్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**ఐలు అభ్యర్థులను గెలిపించాలి**

**ఐలు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాడే "ఆల్ ఇండియా లాయర్స్ యూనియను (ఐలు) అభ్యర్థులను గెలిపించాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఐలు అభ్యర్థులైన మందడపు శ్రీనివాసరావు సీరియల్




నెంబర్ 160, సిహెచ్ శైలజ సీరియల్ నెంబర్ 135, లను జనవరి 30 న జరిగే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి ఎన్నుకోవాలని ఆయన కోరారు. జూనియర్ న్యాయవాదులకు పది వేల రూపాయల ఉపకార వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భువనగిరి సీనియర్ న్యాయవాదులు కల్లూరు రవీందర్ రెడ్డి, వంగేటి విజయభాస్కర్ రెడ్డి, మట్ట వెంకటేశ్వర్లు, భూపాల్ రెడ్డిలను కలిసి ఓట్లు అడిగారు. జిల్లా కోర్టులో లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని , జిల్లాలో అన్ని కోర్టులకు నూతన భవనాలను నిర్మించాలని ఆయన కోరారు. 36 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకు ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు లేకుండా వెల్ఫేర్ ఫండ్ లో సభ్యత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షులు, బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సీస శ్రీనివాస్, ఐలు నాయకులు చింతల రాజశేఖర్ రెడ్డి, జిట్టా భాస్కర్ రెడ్డి, ఆకుల మల్లేశం, పిడుగు ఐలయ్య, నవీన్, మేడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శం

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావులు అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో గల వివేకానంద విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవంగా స్వామి వివేకానంద జయంతిని దేశ వ్యాప్తంగా జరుపుకోవడం గర్వకారణం అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశంలో రామకృష్ణ మఠాన్ని స్థాపించి, భారత యువతకు దిశా నిర్దేశం చేశారని, వివేకానంద స్వామి సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందన్నారు.





వివేకానందుడు చిన్నతనం నుంచే రోజూ ధ్యానం చేసేవాడని, బాలుడిగా ఉన్నపుడు నరేంద్రుడు చాలా ఉల్లాసంగా, చిలిపిగా ఉండేవాడని, యువకులు అందరూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతురావు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆటలలోనూ, చదువులో ముందుండేవాడని, పాఠాన్ని ఒకసారి చదివితే మొత్తం గుర్తుంచుకునేవాడని, అతని జ్ఞాపకశక్తి అమోఘమైనదని, వివేకానంద చేసిన ప్రబోధాలు యువత అలవర్చుకోవాలన్నారు. జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి ధనంజనేయులు మాట్లాడుతూ గొప్ప తత్వవేత్తలలో ఒకరైన స్వామి వివేకానంద జీవితం, బోధనలను గౌరవించడానికి భారత దేశం మొత్తం జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖబాబురావు ,మున్సిపల్ కమిషనర్ రామలింగం , ఎస్.సి కార్పొరేషన్ ఈ.డీ శ్యామ్ సుందర్ , జిల్లా లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువతీ యువకులు క్రీడా సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి..కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరతగతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి 35 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ శాఖ – 22, సివిల్ సప్లై –6, గ్రామీణ అభివృద్ధి శాఖ –2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్– 2, సర్వే ల్యాండ్స్ , వ్యవసాయ, మున్సిపాలిటీ శాఖలకు ఒక్కొకటి చొప్పున అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. వివిధ



శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955